సంపుటి: 1 | సంచిక: 124 | పేజీలు: 4 | వెల: 2/- www.yaadharthavaadhi.in శనివారం, 03 డిసెంబర్ 2022
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# రాష్ట్రంలో సైకో పాలన



## ఒక సైకో.. ఊరికో సైకోను తయారుచేస్తున్నడు: చంద్రబాబు

ముద్దులు పెట్టి మోసం చేస్తున్న జగన్

రాష్ట్రాన్ని కాపాడుకోవడమే అందరి బాధ్యత

అమర్‌రాజా, నారాయణలను కేసులతో వేధిస్తున్నారు

మూడోరోజు 'ఇదేంఖర్మ ఈ రాష్ట్రానికి'లో చంద్రబాబు

ఏలూరు,డిసెంబర్ 2 (యదార్థవాది) వైసిపి సైకోల పనిపట్టే వరకు నిద్రపోనని టీడీపీ నేత చంద్రబాబు ప్రకటించారు. ఒక సైకో ఊరికో సైకో తయారుచేస్తున్నాడని దుయ్యబట్టారు. ముద్దులు పెట్టి ప్రజలను మోసం చేశాడని అన్నారు. సీఎం పదవి నాకు కొత్తా అని టీడీపీ నేత చంద్రబాబు ప్రశ్నించారు. నిడదవోలులో చంద్రబాబు 'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో సైకో పాలన కొనసాగుతోందన్నారు. ఇంత నీచమైన సీఎంను తన రాజకీయ జీవితంలో చూడలేదని, ఒక సైకో ఊరికో సైకోను తయారుచేస్తున్నాడని మండిపడ్డారు. ఏ తప్పూ లేకపోయినా అమరరాజా బ్యాటరీస్‌పై కేసులు పెట్టారని, కేసులపై కేసులు పెడుతూ మాజీమంత్రి నారాయణను వేధిస్తున్నారని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలని నిరంతరం పనిచేశానని, రైతుల పొలాలకు నీరు మిగతా 2లో..

# నా ఇంట్లోనే విచారించండి

- ఆరవ తేదీన విచారణకు సహకరిస్తాను
- ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు సీబీఐ నోటీసులు
- ఢిల్లీలో కానీ, హైదరాబాద్‌లో ఎక్కడైనా విచారణకు హాజరు కావచ్చు



న్యూఢిల్లీ డిసెంబర్ 2 (యదార్థవాది) ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవితకు సీబీఐ నోటీసులు జారీ చేసింది. లిక్కర్ స్కామ్‌లో 160 సి ఆర్ పి సి కింద వివరణ ఇవ్వాలని సీబీఐ కవితకు నోటీసులు ఇచ్చింది. విచారణకు ఢిల్లీలో కానీ, హైదరాబాద్‌లో కానీ ఎక్కడైనా హాజరు కావచ్చని సీబీఐ నోటీసుల్లో పేర్కొంది. కాగా, సీబీఐ నోటీసులపై ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి వివరణ కోరుతూ సీబీఐ సి ఆర్ పి సి సెక్షన్ 160 కింద తనకు నోటీసు జారీ చేశారని ఆమె తెలిపారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో డిసెంబర్ 6వ తేదీన నోటీసులపై వివరణ ఇస్తానని ఆమె అధికారులకు తెలియజేశారు. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మూడు రోజుల క్రితమే నిందితుడు అమిత్ ఆరోరా రిమాండ్ రిపోర్ట్‌లో ఈడీ ఎమ్మెల్సీ కవిత పేరును చేర్చింది. సౌత్ గ్రూప్ ద్వారా ఆప్ నేతలకు రూ.100 కోట్ల ముడుపులు చెల్లించిన వారిలో ఎమ్మెల్సీ కవిత ప్రమేయం ఉన్నట్లు ఈడీ అమిత్ ఆరోరా రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్న సంగతి తెలిసిందే. మద్యం కుంభకోణంలో తనకు సంబంధించిన ఎటువంటి సాక్ష్యాలు లభించకుండా కవిత 10 ఫోన్లను ధ్వంసం చేసినట్లు ఈడీ వెల్లడించింది.

# తెలంగాణలో అమర్‌రాజా పెట్టుబడులు

దివిటిపల్లిలో విద్యుత్ వాహనాల బ్యాటరీల తయారీ.. కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్, గల్లా జయదేవ్

హైదరాబాద్,డిసెంబర్2 (యదార్థవాది) తెలంగాణకు పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే వేల పరిశ్రమలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి, స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. తాజాగా అమరరాజా గ్రూప్ కూడా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో విద్యుత్ వాహనాల బ్యాటరీల తయారీ యూనిట్‌ను నెలకొల్పనున్నట్లు అమరరాజా గ్రూప్ ప్రకటించింది. ఈ మేరకు అమరరాజా సంస్థ, తెలంగాణ ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్రంలో లిథియం అయాన్ గిగా ఫ్యాక్టరీ నెలకొల్పనుంది. రాష్ట్రంలో రూ. 9,500 కోట్ల పెట్టుబడులు పెట్టడంతో పాటు 4,500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు అమరరాజా గ్రూప్ ప్రకటించింది. ఈ ఒప్పంద కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్, అమరరాజా గ్రూప్ డైరెక్టర్ గల్లా జయదేవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టనున్న అమరరాజా గ్రూప్ సంస్థకు మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు పెట్టుబడులకు ముందుకొచ్చిన జయదేవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. సుమారు రూ. 9,500 కోట్ల మిగతా 2లో..



# రేవంత్‌ను దింపడం అసాధ్యం

ఎమ్మెల్యే జగ్గారెడ్డి.. మాది తోడి కోడళ్ల పంచాయితీ: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 2 (యదార్థవాది) టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అసెంబ్లీ ఆవరణలో ఎదురుపడ్డారు. ఇద్దరూ కలిసి సీఎల్పీలోకి వెళ్లారు. ఈక్రమంలో ఇద్దరి మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. జగ్గారెడ్డికి, నాకు మధ్య జరిగేది తోడికోడళ్ల పంచాయితీనే. పొద్దున తిట్టుకుంటం. మళ్లీ కలిసిపోతాం అని రేవంత్ అన్నారు. తమ ఇద్దరి మధ్య ఎలాంటి విబేధాలు లేవని రేవంత్, జగ్గారెడ్డి ఈసందర్భంగా స్పష్టం చేశారు. రేవంత్ పాదయాత్రకు నా మద్దతుపై త్వరలో ప్రకటన చేస్తా. ఇంకా పదేళ్లు అయినా రేవంత్ దిగిన తర్వాతనే నేను పీసీసీ అవుతా. రేవంత్ ను దింపి పీసీసీ కావడం సాధ్యం కాదని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

# న్యాయమూర్తుల బదిలీలను నిలిపి వేయండి

న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పని చేసే స్వేచ్ఛను కల్పించాలి

గవర్నర్ కు విజ్ఞప్తి చేసిన ఏపీ అడ్వొకేట్ జేఏసి



విజయవాడ డిసెంబర్ 2 (యదార్థవాది) న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పనిచేస్తేనే న్యాయం జరుగుతుంది. ఏపీ అడ్వొకేట్ జేఏసి. న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పనిచేసినపుడే కక్షిదారులకు న్యాయం జరుగుతుందని ఏపీ అడ్వొకేట్ జేఏసీ అభిప్రాయపడింది. ఏపీ అడ్వొకేట్ జేఏసీకి చెందిన పలువురు న్యాయవాదులు రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్‌ను కలిసి వినతిపత్రం అందించారు.అనంతరం వారు మీడియాతో మిగతా 2లో..

# ఏపీలో ఆస్పత్రులపై ఐటీ, ఈడీ దాడులు

అక్కినేని ఉమెన్స్ అస్పత్రిలోనూ తనిఖీలు

అమరావతిడిసెంబర్ 2 (యదార్థవాది) తెలంగాణలోని మల్లారెడ్డి ఆస్పత్రులపై దాడుల తరవాత ఇప్పుడు ఐటి అధికారులు ఆంధ్రా ఆస్పత్రులపై దృష్టి సారించారు. అక్రమాలకు ఒడిగడుతున్న ఆస్పత్రలపై దాడులకు దిగారు.గుంటూరు, విజయవాడలోని పలు ఆస్పత్రులు, పలువురి ఇళ్లపై శుక్రవారం ఈడీ, ఐటీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. గుంటూరులోని మంగళగిరి ఎన్‌ఆర్‌ఐ ఆస్పత్రిలో మిగతా 2లో..



# కేసీఆర్ నిర్వాకంతో తెలంగాణ ఇజ్జత్ పోయింది

పంజాబ్ రైతులకు ఇచ్చిన చెక్కులు బౌన్స్: సంజయ్

- లిక్కర్, క్యాసినో దందాల్లో కేసీఆర్ బిడ్డ
- భూముల్ని కబ్జా చేసేందుకే ధరణి
- నందన్ గ్రామ రచ్చబండలో బండి విమర్శలు

నిర్మల్,డిసెంబర్ 2 (యదార్థవాది) పంజాబ్ రైతులకు ఇచ్చిన చెక్కులు బౌన్స్ కావడంతో సీఎం కేసీఆర్ ను చూసి దేశమంతా నవ్వుకుంటోందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు.నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గంలోని నందన్ గ్రామంలో పాదయాత్ర చేస్తున్న ఆయన మాట్లాడుతూ లిక్కర్ క్యాసినో దందాల్లో కేసీఆర్ బిడ్డవేలకోట్ల పెట్టుబడులు పెట్టారని, ఇక్కడున్నవి బెల్ట్ షాపులు కాదని.. అవి కేసీఆర్ షాపులని ఆరోపించారు. లిక్కర్ దందాలో ఎమ్మెల్సీ కవిత వేల మిగతా 2లో..

# మరుగుదొడ్ల పైనా... పన్ను వేస్తున్న జగన్

- డ్వాక్రా సంఘాలను దెబ్బతీసిన జగన్ విధానాలు
- డ్వాక్రా మహిళలతో బాబు ముఖాముఖి

ఏలూరు,డిసెంబర్2 (యదార్థవాది) డ్వాక్రా సంఘాల స్వయం సాధికారత స్ఫూర్తిని సీఎం జగన్ దెబ్బతీశారని, మహిళాశక్తి అంటే ఏంటో మళ్లీ ప్రపంచానికి చాటి చెప్పాల్సిన సమయం వచ్చిందని టిడిపి అధినేత చంద్రబాబు వ్యాఖ్యానించారు. కొవ్వూరులోని డ్వాక్రా, అంగన్వాడీ, పొదుపు సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల స్వయం సాధికారత స్ఫూర్తిని సీఎం జగన్ దెబ్బతీశారు. సీఎం మాటలు కోటలు దాటుతున్నాయి.. కానీ, అమలు మాత్రం గడప దాటట్లేదన్నారు. ఇచ్చే డబ్బుకు, సీఎం దోచుకునే దానికి పొంతన లేదు. మహిళలు తమ ఇంటి ఆర్థిక పరిస్థితిని బేరీజు వేసుకోవాలి. గత 4ఏళ్లలో మీ ఖర్చులు పెరిగిపోయాయా.. లేదా? అనేది చూసుకోవాలి. మీ కొనుగోలు శక్తి మిగతా 2లో..



మొదటిపేజీ తరువాయి..
పెట్టుబడులు రావడం గొప్ప విషయమన్నారు. అమరరాజా కంపెనీకి అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. 37 ఏండ్లుగా అమరరాజా సేవలం దిస్తోంది. పారిశ్రామికవేత్తలకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో మానవ వనరులు సమృద్ధిగా ఉన్నాయని కేటీఆర్ ప్రకటించారు. పెట్టుబడులకు తెలంగాణ అనుకూలమైన ప్రదేశమని గల్లా జయదేవ్ పేర్కొన్నారు. నూతన సాంకేతికతతో బ్యాటరీల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడిరచారు. తెలంగాణలో మా సంస్థ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. వచ్చే 10 ఏండ్లలో తెలంగాణలో రూ. 9,500 కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నామని జయదేవ్ స్పష్టం చేశారు.

## గంగమ్మ తల్లి బోనాల జాతర



కోరుట్ల,డిసెంబర్ 2(యదార్థవాది) జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గంగమ్మ తల్లికి మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నెత్తిన బోనాలు ఎత్తుకుని కోరుట్ల పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో అతిథులుగా జే.యన్.సునీత,సురభి నవీన్ కుమార్,కౌన్సిలర్ గంగపుత్ర సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు మాడవేణి నరేష్,రవీందర్ రోడ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు సిరికొండ సురేష్, ఇట్యాల నవీన్,సిరికొండ నరేష్,గంగపుత్ర సంఘం సభ్యులు, మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో... పౌష్టికాహారం అందడం లేదా..?

- పౌష్టికాహారం అందని ఎడల మా దృష్టికి తీసుకురావాలి
- గ్రామ సర్పంచ్ జూదం వెంకటేష్



వనపర్తి, డిసెంబర్ 2 (యదార్థవాది) పెబ్బేరు మండల పరిధిలో కొత్త సూగూరు గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ జూదం వెంకటేష్ ఆధ్వర్యంలో విహెచ్ ఎన్ డి కార్యక్రమం నిర్వహించి, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం గ్రామ సర్పంచ్ జూదం వెంకటేష్ మాట్లాడుతూ గర్భిణీలు చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం ప్రీతి ఒక్కరు అంగన్వాడి కేంద్రంలో తినాలని సూచించారు.గ్రామంలో ఎవరికైనా పౌష్టికాహారం అందని ఎడల మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చిన్నపిల్లలు అంగవైకల్యానికి గురి కాకూడదనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో ప్రతి గ్రామానికి పౌష్టికాహారం సరఫరా చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి,ఏఎన్ఎం అనురాధ, అంగన్వాడి టీచర్ స్వరూప రాణి, మంజుల, ఆశ వర్కర్లు నాగమణి, భారతి,పిల్లలు తల్లిదండ్రులు విజయలక్ష్మి, మనీషా, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంతో మేలు

అధికదిగుబడికి ఎంతో మంచిది



సిద్దిపేట,డిసెంబర్2 (యదార్థవాది) రైతులు పాత వ్యవసాయ పద్ధతులతోనే ఖర్చులు పెట్టి ఆర్థికంగా నష్ట పోవద్దని జిల్లా వ్యవసాయాధికారి సలహా ఇచ్చారు. నూతన వ్యవసాయ పద్ధతులతో సేంద్రియ వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. రైతులకు సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడి వస్తుందన్నారు. బ్యాంక్ ఖాతాలను తీసుకోవాలని రైతులు పండిరచిన పంటలు అమ్మితే వచ్చే సోమ్ము నేరుగా తమ ఖాతాలో జమవుతుందని తెలిపారు. భూసార పరీక్షలు చేసుకొని ఆ భూమిలో ఏ పంట పండుతుందో వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటసాగు చేసుకోవాలన్నారు. భూసార పరీక్షలతో రైతులకు ఎంతో జరుగుతుందని అన్నారు. మట్టి నమూనాను వేర్వేరుగా నీటి పారుదల, వర్షాధార పంటల కింద రెండు కేటగీరిలుగా విభజించామని తెలిపారు. రైతులు సేంద్రియ విధానంతో పంటలు సాగు చేస్తే ఆరోగ్యకరమైన పంటలు, ఆశించిన దిగుబడి వస్తుందని అన్నారు. రైతులకు అందుబాటులో ఉండే పేడ, ఆవుమూత్రం, మట్టి, నీరు, బెల్లంతో సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవచ్చని సూచించారు. వాటి వాడకం వల్ల భూముల్లో సారం పెరిగి సూక్ష్మ జీవులు రెట్టింపు అయ్యే అవకాశముందన్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందులో భాగంగానే భూరికార్డుల ప్రక్షాళణ చేపట్టిందన్నారు. అంతే కాకుండా ఎకరానికి రూ. 4 వేలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు.గ్రామంలో ఉన్న రైతు సమన్వయ సమితి సభ్యులు ప్రభుత్వానికి, రైతులకు మధ్య వారధిలా పని చేయాలన్నారు. గ్రామాల్లోని రైతులందరూ ప్రధాన మంత్రి ఫసల్‌భీమా యోజన పథకంలో భీమా చేయాలన్నారు.. ఇందుకుగాను మిర్చి, జొన్న, వరి, వేరుశనగ డి సెంబర్ 31, మొక్కజొన్నకు డిసెంబర్ 15 చివరి తేదీ అని ఆయన వెల్లడిరచారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.





# రాష్ట్రంలో సైకో పాలన

మొదటిపేజీ తరువాయి..
ఇచ్చేందుకు ఎంతో దూరదృష్టితో వ్యవహరించానని చంద్రబాబు గుర్తుచేశారు. జగన్‌రెడ్డి సర్కార్ పోలవరం ప్రాజెక్టును గోదావరి నదిలో కలిపేసిందని దుయ్యబట్టారు. ఏపీకి జీవనాడి లాంటి పోలవరాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. డ్వాక్రా సంఘాలను సీఎం జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. పరదాలు, పోలీసులను అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి పాలన చేస్తున్నారని చంద్రబాబు ఎద్దేవాచేశారు. అమరరాజా బ్యాటరీస్ ఫ్యాక్టరీపై వైసీపీ ప్రభుత్వం కావాలనే కుట్రపన్నుతోందని మాజీ చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. చిత్తూరు జిల్లా తిరుపతి శివారులోని కరకకంబాడిలో ఉన్న అమరరాజా బ్యాటరీస్ ఫ్యాక్టరీని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారనే వార్తల నేపథ్యంలో చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై చంద్రబాబు నాయుడు స్పందించారు.వైసీపీ ప్రభుత్వం కుట్రపూరితంగా ప్రవర్తిస్తోందని ధ్వజమెత్తారు. సుమారు ఇరవై వేల మందికి ఉపాధి కల్పిస్తున్న అమరరాజా వంటి పరిశ్రమలను కూడా వైసీపీ ప్రభుత్వం.. పారిపోయేలా చేస్తోందని మండిపడ్డారు. ఒకప్పుడు గల్లా కుటుంబం కాంగ్రెస్‌లో ఉన్న సమయంలో టీడీపీ అధికారంలో ఉన్నా.. అమరరాజా ఇండస్ట్రీని ప్రోత్సహించామే తప్ప.. ఎలాంటి కుట్రలూ చేయలేదని చంద్రబాబు గుర్తు చేశారు. దివంగత సీఎం రాజశేఖర రెడ్డి భూములు ఇస్తే.. వాటిని జగన్‌మోహన్ రెడ్డి కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఏ తప్పూ లేకపోయినా అమరరాజా కంపెనీపై కేసులు పెట్టారని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో వేధించారని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో.. తాను సీఎంగా ఉన్న సమయంలో లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొస్తే.. ప్రస్తుత సీఎం జగన్ నిరుద్యోగుల కడుపు కొడుతున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఉభయ గోదావరి జిల్లాల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన మూడో రోజు శుక్రవారం కొనసాగింది. జగన్ (ఏజీజీనీ) పాదయాత్రలో ముద్దులు పెడితే, ఏదో ఉద్ధరిస్తారని అనుకుని మోసపోయారన్నారు. ఇప్పుడు మహిళలను పిడిగుద్దులు గుద్దుతున్నారన్నారు. జగన్ పాలనలో మహిళలకు అన్యాయం జరుగుతోందన్నారు. డ్వాక్రా సంఘాలను కేవలం సీఎం సభలకు ఉపయోగిస్తున్నారని, జగన్‌రెడ్డి సభల్లో చప్పట్లు కొట్టకపోతే.. పెన్షన్ కట్, అమ్మఒడి కట్ చేస్తున్నారని చంద్రబాబు విమర్శించారు. మహిళలు రాజకీయంగా రాణించాలని.. ఆర్థికంగా ముందుకు వెళ్లాలని చంద్రబాబు పిలుపిచ్చారు. సీఎం జగన్ ఇచ్చే డబ్బులకు.. దోచుకునేదానికి పొంతన లేదని విమర్శించారు. దిశ చట్టం లేకపోయినా.. ఆ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటారట... ప్రభుత్వ పనులను ఎండగట్టడంలో డ్వాక్రా మహిళలు ముందుండాలన్నారు. టీడీపీ హయాంలో డ్వాక్రా మహిళలకు లబ్ది చేకూరిందని, డ్వాక్రా సంఘాలకు రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలిచ్చామని చంద్రబాబు పేర్కొన్నారు.

## మరుగుదొడ్ల పైనా... పన్ను వేస్తున్న జగన్

మొదటిపేజీ తరువాయి..
తగ్గిందో లేదో ఆలోచన చేయాలి. కేవలం తన సభలకు హాజరు కావడం కోసమే డ్వాక్రా సంఘాలను సీఎం జగన్ వినియోగించుకుంటున్నారని మండిపడ్డారు. మహిళల ఆత్మగౌరవానికి తెదేపా మరుగుదొడ్లు కట్టిస్తే, వాటిపైనా పన్ను విధించిన ఘనత ఈ ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే మళ్లీ డ్వాక్రా సంఘాలను బలోపేతం చేస్తాం. మహిళలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని చంద్రబాబు తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన మూడో రోజు శుక్రవారం కొనసాగుతోంది. ఈ సందర్భంగా కొవ్వూరులో ఆయన మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ జగన్ పాదయాత్రలో ముద్దులు పెడితే, ఏదో ఉద్ధరిస్తారని అనుకుని మోసపోయారన్నారు. ఇప్పుడు మహిళలను పిడిగుద్దులు గుద్దుతున్నారన్నారు. జగన్ పాలనలో మహిళలకు అన్యాయం జరుగుతోందన్నారు. డ్వాక్రా సంఘాలను కేవలం సీఎం సభలకు ఉపయోగిస్తున్నారని, జగన్‌రెడ్డి సభల్లో చప్పట్లు కొట్టకపోతే.. పెన్షన్ కట్, అమ్మఒడి కట్ చేస్తున్నారని చంద్రబాబు విమర్శించారు. మహిళలు రాజకీయంగా రాణించాలని ఆర్థికంగా ముందుకు వెళ్లాలని చంద్రబాబు పిలుపిచ్చారు. సీఎం జగన్ ఇచ్చే డబ్బులకు దోచుకునేదానికి పొంతన లేదని విమర్శించారు. దిశ చట్టం లేకపోయినా ఆ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటారట, ప్రభుత్వ పనులను ఎండగట్టడంలో డ్వాక్రా మహిళలు ముందుండాలన్నారు. టీడీపీ హయాంలో డ్వాక్రా మహిళలకు లబ్ది చేకూరిందని, డ్వాక్రా సంఘాలకు రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలిచ్చామని చంద్రబాబు పేర్కొన్నారు. టీడీపీ హయాంలో ఆడవారి ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్లు ఇస్తే, వాటిపై జగన్ పన్ను వేస్తున్నారని మండిపడ్డారు.

## చిత్రావతిలో బోటింగ్‌కు శ్రీకారం



కడప డిసెంబర్ 2(యదార్థవాది):: చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో రూ.6.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారభించారు. కడప జిల్లాలో జగన్ పర్యటిస్తున్నారు. కడప జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సిఎం జగన్ పాల్గొనను న్నారు. శుక్రవారం ఉదయం తాడేపల్లి నుండి గన్నవరం విమానాశ్రయానికి ముఖ్యమంత్రి చేరుకున్నారు. అక్కడి నుండి కడపకు చేరుకున్నారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కడప ఎంపి వైయస్ అవినాష్ రెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి, జిల్లా అధికారులు స్వాగతం పలికారు. రిజర్వాయర్ వద్ద టూరిజం పార్క్, రెస్టారెంట్, బోటింగ్‌ను ఏర్పాటు చేశారు. పార్నపల్లి రిజర్వాయర్ వద్దకు సిఎం చేరుకున్నారు. సీబీఆర్ వద్ద బోటింగ్ జెట్టీని ప్రారంభించారు. సీబీఆర్ వద్ద బోటింగ్ జెట్టీలో సిఎం జగన్, ఎంపి అవినాష్ రెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కలిసి బోటింగ్ చేశారు. అనంతరం వైఎస్సార్ లేక్ వ్యూ పాయింట్‌కు చేరుకుని వైఎస్సార్ లేక్ వ్యూ రెస్టారెంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. లింగాల మండల నాయకులతో మాట్లడతారు. అంతేకాకుండా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి ఇడుపులపాయలోని గెస్ట్‌హౌస్‌కు చేరుకుని రాత్రి అక్కడ బస చేస్తారు.

## జాత్యహంకారం సమర్థనీయం కాదు

లండన్,డిసెంబర్2 (యదార్థవాది)
వెలుగు చూసిన సంఘటన గురించి కానీ సునాక్ నేరుగా ప్రస్తావించకపోవడం గమనార్హం. జాత్యహంకారాన్ని ఎదుర్కోవడంలో దేశం అద్భుతమైన ప్రగతి సాధించిందని, అయితే దాన్ని నిర్మూలించే పని ఇంకా పూర్తికాలేదని రిషి సునాక్ చెప్పారు. అందుకే అది ఎప్పుడు కనిపించినా ఎదిరించాలన్నారు. ప్రిన్స్ విలియం గాడ్ మదర్ లేడీ సుసాన్ హసీ జాత్యహంకార ధోరణి ప్రదర్శించారనే ఆరోపణలు కలకలం రేపాయి. ఆమె ఓ ఆఫ్రికన్‌తో వ్యవహరించిన తీరు విమర్శలకు దారితీసింది. ఈ నేపథ్యంలోనే రిషి తన అభిప్రాయాలను వ్యక్తంచేశారు. ఆఫ్రికా, కరీబియన్ మూలాలు గల బ్రిటిష్ జాతీయురాలు ఎన్‌గోజీ ఫులని ట్విటర్లో వెల్లడిరచిన విషయాలు ఈ వివాదానికి కారణమయ్యాయి. రాయల్ ఎయిడ్ సుసాన్ హసీ తనను పదేపదే 'ఆఫ్రికాలో ఏ ప్రాంతం నుంచి వచ్చారు మీరు?' అని ప్రశ్నించడం హింసించినట్లుగా అనిపించిందని చెప్పారు. కింగ్ ఛార్లెస్ సతీమణి కెమిల్లా ఆతిథ్య మిచ్చిన ఓ కార్యక్రమానికి తాను హాజరయ్యానని, అప్పుడు హసీ పదేపదే ఆ ప్రశ్న అడగడం బాధించిందన్నారు. చివరకు 'నేను ఇక్కడే పుట్టాను, బ్రిటిషర్‌ను' అని చెప్పానని తెలిపారు. ఈ నేపథ్యంలో రాయల్ ఎయిడ్ హసీ తన పదవికి రాజీనామా చేశారు. తాను ప్రవర్తించిన తీరుకు క్షమాపణ కోరారు. బకింగ్‌హామ్ ప్యాలెస్ విడుదల చేసిన ప్రకటనలో సుసాన్ హసీ వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదని, తీవ్రంగా విచారించదగినవని పేర్కొన్నారు.

## ..తెలంగాణ ఇజ్జత్ పోయింది

మొదటిపేజీ తరువాయి..
కోట్లు పెట్టుబడి పెట్టిందని బండి సంజయ్ ఆరోపించారు. నందన్ తండాలో జరిగిన రచ్చబండలో మాట్లాడిన బండి సంజయ్.. ఫాంహౌజ్ లో వ్యవసాయం చేసే కేసీఆర్ కోటీశ్వరుడైతే... అన్నదాతలు ఎందుకు అప్పులపాలైతున్నారని ప్రశ్నించారు. హైదరాబాద్ చుట్టు పక్కల భూముల్ని కబ్జా చేసేందుకే ధరణి తీసుకొచ్చారని విమర్శించారు. పంజాబ్ రైతులకు కేసీఆర్ ఇచ్చిన చెక్కులు చెల్లడం లేదన్నారు. రాష్ట్రంలో అమలౌవుతున్న ప్రతీ స్కీంలో కేంద్రం పైసలు ఉన్నాయన్నారు. టీఆర్ఎస్ నేతలు ఎన్నికల సమయంలో వచ్చి..ఎన్నికల తర్వాత పత్తా లేకుండా పోతరని బండి సంజయ్ అన్నారు.. కేసీఆర్.. అయితే పెళ్లి కోరుతరు..లేకపోతే చావు కోరతారన్నారు. మోడీ ఛాయ్ అమ్మిన వ్యక్తని..ఆయన పేదోళ్ల గురించి ఆలోచిస్తారన్నారు. తెలంగాణలో విద్యావ్యవస్థ అధ్వానంగా ఉందన్నారు. స్కూళ్లల్లో విద్యార్థులుంటే..టీచర్లు లేరు..టీచర్లు ఉంటే..విద్యార్థులు లేరని విమర్శించారు. ముఖ్యమంత్రి 100 రూములతో ఇల్లు కట్టుకున్నారని, 300 ఎకరాల్లో వ్యవసాయం చేస్తు కోట్లు గడిస్తున్నారని.. రైతులు మాత్రం అప్పుల పాలవుతున్నారని అన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల కోట్ల రూపాయల విలువైన జాగాలను కబ్జా చేసేందుకే 'ధరణి ' తెచ్చారని విమర్శించారు. తెలంగాణ రైతులను పట్టించుకోని కేసీఆర్ పంజాబ్ రైతులకు మాత్రం మూడు లక్షల రూపాయల ఆర్థిక సాయం చేశారని చివరికి ఆ చెక్కులు బౌన్స్ అవడంతో తెలంగాణ ఇజ్జత్ పోయిందన్నారు. పేదోళ్ల సమస్యలు, బాధలను తెలుసుకోవాలని ప్రధాని మోదీ ఆదేశిస్తేనే పాదయాత్ర చేస్తున్నానని బండి సంజయ్ స్పష్టం చేశారు.





## ఏపీలో ఆస్పత్రులపై ఐటీ, ఈడీ దాడులు

మొదటిపేజీ తరువాయి..
ఈడీ, ఐటీ అధికారులు నాలుగు బృందాలుగా వీడిపోయి సోదాలు నిర్వహించారు. ఆస్పత్రుల్లోని రికార్డులను పరిశీలించారు. నిమ్మగడ్డ ఉపేంద్రనాథ్ ఇంట్లోనూ సోదాలు నిర్వహించిన అధికారులు, ఎన్ఆర్ఐ ఆస్పత్రి పాత మేనేజ్‌మెంట్ డైరెక్టర్ ఇళ్లలోనూ సోదాలు చేశారు.విజయవాడలోని అక్కినేని ఉమెన్స్ ఆస్పత్రిలో ఈడీ తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా విదేశీ పెట్టుబడుల వ్యవహారంలో ఈ దాడులు కొనసాగాయి. కొవిడ్ సమయంలో భారీగా అవకతవకలు జరిగాయని గుర్తించిన అధికారులు ఈ దాడులు నిర్వహించారు. సుమారు 1500 మంది కొవిడ్ కేసులకు చెందిన వివరాలను నమోదు చేయాలేదని వారికి కంప్యూటర్ రసీదులు కాకుండా మాన్యువల్ రసీదులు, నకిలీ రసీదులతో నిధులు పక్కదారి పట్టించారని కేసులు నమోదు అయ్యాయి. ఆస్పత్రుల నిర్వహణకు వచ్చిన నిధులు పక్కదారి పట్టించి ఇతర భవనాల కోసం వెచ్చించినట్లు, ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో ఎంబీబీఎస్ సీట్లకు సంబంధిన ఫీజుల విషయంలో నిధుల గోల్‌మాల్ జరిగిందని గుర్తించిన అధికారులు ఆ దిశగా నిర్వాహకులపై దాడులు చేశారు.

## న్యాయమూర్తుల... బదిలీలను నిలిపివేయండి

మొదటిపేజీ తరువాయి..
మాట్లాడుతూ ఏపీ హైకోర్టు న్యాయమూర్తుల బదిలీలను నిలిపివేయాలని గవర్నర్‌ను కోరినట్లు చెప్పారు.ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ డి. రమేష్‌లను కొలీజియం సిఫార్సు మేరకు బదిలీ చేయడం సరికాదన్నారు. ఇది సాధారణ బదిలీల్లో భాగంగా జరిగింది కాదని అడ్వొకేట్ జేఏసీ న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ అంశంపై గవర్నర్, ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను కలిసి వివరించినట్లు చెప్పారు. దీనిపై గవర్నర్ సానుకూలంగా స్పందించారన్నారు. అడ్వొకేట్ జేఏసీ అభ్యంతరాలను రాష్ట్రపతికి పంపాలని గవర్నర్‌ను కోరినట్లు చెప్పారు. ఈనెల 4న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజయవాడకు రానున్నారని,ఆమెను కలిసి వినతి పత్రం ఇచ్చే అవకాశం కల్పించాలని గవర్నర్‌ను కోరామని న్యాయవాదులు వివరించారు.

## అభివృద్ధి,సంక్షేమంలో ముందున్నాం

ఓర్వలేకనే విపక్షాల విమర్శలు : ఎమ్మెల్యే



మహబూబాబాద్, డిసెంబర్2 (యదార్థవాది): జిల్లాలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల అమలు సక్రమంగా సాగుతున్నాయని,వీటిని చూడలేని కాంగ్రెస్ తదిర పార్టీల వారు విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. నిరుపేదల అభివృద్ధే సర్కారు ధ్యేయమని మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం శరవేగంగా సాగుతోందని, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందుతున్నాయని అన్నారు.ఆసరా, రుణ మాఫీ, గురుకు లాల ఏర్పాటు, మధ్యాహ్న భోజనం, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, నిరుపేదలకు భూ పంపిణీ, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందేలా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఉమ్మడి పాలనలో వివక్షకు గురైన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తరవాతనే అభివృద్ధిలో ముందున్నదని అన్నారు. పోరాడి సాధించుకున్న ప్రత్యేక రాష్టాన్ని బంగారు తెలంగాణగా మార్చడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. మరో పదిహేనేళ్ల వరకు టీఆర్ఎస్ సర్కారే రాష్ట్రంలో అధికారంలో ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తండాలను పంచాయతీలు ఎందుకు చేయలేదని, ఎస్టీలకు ఉచిత విద్యుత్ ఇవ్వలేదెందుకని, రిజర్వేషన్ల అమలుకు ఎందుకు శ్రీకారం చుట్టలేదని మండిపడ్డారు. స్వరాష్ట్రంలో నేడు నిరంతరం కరెంట్ ఉంటుందన్నారు. గృహాలకు, వ్యవసాయ రంగానికి తిప్పలు తప్పాయని అన్నారు. 24 గంటల కరెంట్‌తో రైతు బాంధవుడిగా సీఎం కేసీఆర్ నిలిచారన్నారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆరేనని గుర్తుచేశారు. సాగు నీటి కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించారు. ప్రాజెక్టులను అడ్డుకోవడానికి కాంగ్రెస్ నేతలు కుట్రలు చేస్తున్నారని అన్నారు.



**రాజేంద్రనగర్, డిసెంబర్ 2 (యదార్థవాది) :** ప్రతీ బస్తీలో చెత్తా చెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మున్సిపల్ అధికారులకు మైలార్దేవ్పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం మైలార్ దేవ్పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలీపురంలో డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్వచ్ఛ మిత్ర బుక్కులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు రోడ్లు స్వీపింగ్ చేసేందుకు గాను గల్లీ గల్లీలో రిపోర్ట్ ఉండే విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. దీని ద్వారా డివిజన్ పరిధిలో ఎక్కడ కూడా పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ప్లాస్టిక్ రహిత డివిజన్ గా తీర్చి దిద్దే విధంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆడికే జనార్దన్ బుచ్చి రెడ్డి సుధాకర్ రెడ్డి రావుల భాస్కర్ రామకృష్ణ నర్సింహ రెడ్డి రాజు స్వామీ జిహెచ్ఎంసి సానిటేషన్ జవాన్ సమేశ్ పారిశుధ్య కార్మికులు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అన్నారు. వ్యవసాయ రంగాన్ని లాభాలదిశగా మార్చేందుకు ముఖ్యమంత్రి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నారని, గతంలో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి నిజం చేసి అధికారులను గ్రామస్థాయిలో నియమింపజేసి గ్రామాలలో పరిస్థితులతో పాటు వ్యవసాయ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కావాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు చేపడుతుందని తెలిపారు. సాగు చేసిన ప్రతి ఎకరాకు గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారని రైతు నష్టపోకుండా కనీస మద్దతు ధర ఇచ్చేలా చూస్తున్నారని అన్నారు. వాతావరణ ప్రకారం పంటలు వేయడం జరుగుతుందని వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పంటలు వేస్తే రైతుకు మంచి ధర వచ్చే అవకాశం ఉందని భావించి ఆ విధంగా చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పట్ల వ్యవసాయం పట్ల అత్యధిక శ్రద్ధ చూపి ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రైతుల కోసం చేపట్టడం జరిగిందని క్షేత్రస్థాయిలో రైతు భరోసా కేంద్రాలను నెలకొల్పడం ద్వారా వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యత తెలుస్తోందన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని వ్యవసాయ మిషన్ పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి ఇచ్చి వ్యవసాయ రంగానికి తగిన విధంగా చర్యలు తీసుకుంటుందని జిల్లాలో అత్యధిక కృషి జరుగుతోందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అదేవిధంగా సేంద్రియ వ్యవసాయాన్ని కూడా ప్రాధాన్యత ఇచ్చి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. జిల్లాలోపాడి పరిశ్రమ మీద కూడా ఎక్కువమంది ఆధారపడి జీవిస్తున్నారని, దేశీయ ఆవులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పలువురు రైతులు ఉపాధి హామీ పనులను వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని కోరడం జరుగుతుందని వివరించారు. మొదట ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ స్థితిగతులను గురించి జిల్లా వ్యవసాయ అధికారి రత్న ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌లు, రైతులు పలు అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, శాస్త్రవేత్త చంద్రశేఖర రెడ్డి, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి వెంకటరావు, పట్టు పరిశ్రమ శాఖ అధికారిని శోభారాణి,ఉద్యాన వనశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు రామచంద్రారెడ్డి సభ్యులు అధికారులు రైతులు పాల్గొన్నారు.



## చెత్తను కంపోస్ట్ ఎరువుగా తయారుచేసి మొక్కలకు అందిస్తాం:

### కె.ఫల్గుణ్ కుమార్ కమిషనర్



**రాజేంద్రనగర్, డిసెంబర్ 02 (యదార్థవాది) :** ఇంట్లోని చెత్తను పోగుచేసి మున్సిపల్ సిబ్బందికి అందిస్తే కంపోస్టు ఎరువు తయారు చేసి మొక్కలకు అందించడం జరుగుతుందని మణికొండ మున్సిపల్ కమిషనర్ కె.ఫల్గుణ్ కుమార్ చెప్పారు. శుక్రవారం మణికొండ మున్సిపల్ పరిదిలో ఉదయం 11 గంటలకు శ్రీగాయత్రీ టెక్నో స్కూల్ విద్యార్థులు యాజమాన్యం వెంకటేశ్వర కాలనీలో ఉన్న కంపోస్ట్ యార్డ్ ను సందర్శించి ఎరువులు తయారీ విధానం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.ఫల్గుణ్ కుమార్ డిఇ దివ్యజ్యోతి ఎఈ.సాయి మౌనిక శానిటేషన్ ఇంచార్జి సంపత్ శానిటేషన్ జవానులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహనే.. అసలైన నివారణ




**కరీంనగర్, డిసెంబర్ 2 (యదార్థవాది) :** ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం విట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ర్యాలీ నిర్వహించారు. కమాన్ చౌరస్తా నుంచి తెలంగాణా చౌక్ వరకు కాలేజీ విద్యార్థిని విద్యార్థులు ఎయిడ్స్ పై అవగాహన కలిగిస్తూ ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం గీతభవం నుంచి ఫిల్మ్ భవన్ వరకు ర్యాలీ కొనసాగింది. డియంహెచ్ఓ పిలుపు మేరకు ఫిలిం భవన్‌లో జరిగిన ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమంలో కళాశాల అడిషనల్ డైరెక్టర్ బీ.గోవింద్ రావు మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారి ఇంకా పూర్తిగా నశించి పోలేదని ఈతరం యువత చెడు మార్గాలలో వెళ్లకుండా ఎయిడ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ.మురళి మాట్లాడుతూ ప్రివెన్షన్ ఇస్ బెటర్ దేన్ క్యూర్ అని అన్నారు. ర్యాలీ లో ఏ.ఓ సుధాకర్ రావు యం.పవన్ రావు, కే.లక్ష్మణ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నాంపల్లి స్టాలిన్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలను పరిశీలించిన నోడల్ ఆఫీసర్ శ్రీలత

**నరసింహులపేట, డిసెంబర్ 02 (యదార్థవాది)** మండల ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ ఆఫీసర్ టి.శ్రీలత పలు పాఠశాలలను శుక్రవారం సందర్శించినట్లు తెలిపారు. మండలంలోని ప్రాథమిక పాఠశాల బొడ్డి తండా, ప్రాథమికోన్నత పాఠశాల ముంగిమడుగు, ప్రాథమిక పాఠశాల పకీర తండా,ప్రాథమిక పాఠశాల మంగలి తండాలను సందర్శించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని, రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించినట్లు వెల్లడించారు. అనంతరం వివిధ పాఠశాలలో మాదిరి పాఠ్య బోధనను పరిశీలించి ట్యాంగరిన్ యాప్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, బాలాజీ వెంకటయ్య, రాజు, సీఆర్పీలు శేషుకుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నట్లు వెల్లడించారు.



# పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయాలి



**గుంటూరు, డిసెంబర్ 2 (యదార్థవాది) :** గుంటూరుజిల్లా దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కమిటీ సభకు దేవా సోతు చంద్రనాయక్ నాయక్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా దేవకుమార్ అతిథులుగా గుంటూరు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు భూపతి సునీల్ కుమార్ గూడవల్లి గంగాధర్ బందెల శ్రీనివాసరావు హేమలత మల్లెల చిన్నప్ప ముజేశ్వాల్ సాంబశివరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సభాధ్యక్షులు దేవా సొత్తు చంద్రనాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం పరిధిలో దళితులు గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గం చూపారన్నారు. ఆయన మార్గంలోనే పయనిస్తున్న దళితులు గిరిజనులు ఆర్థికపరమైన అనేకమైన అవరోధాలను ఎదుర్కొంటున్న తమ ఉద్యమ స్ఫూర్తితో దేశంలోనే తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక చట్టాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. ఉప ప్రణాళిక చట్టం సెక్షన్ 22 రూల్ ఆఫ్(1)ప్రకారం అమలు చేయడానికి జిల్లా స్థాయిలో పర్యవేక్షణ కమిటీని నియమించాలన్నారు. ప్రణాళిక శాఖ 1వ.నంబర్ 2013న జీవో నెంబర్ 34 ను విడుదల చేయడం జరిగిందన్నారు. నీతి అయోగ్ మార్గదర్శకాల ప్రకారం బడ్జెట్లో ఎస్సీలకు ఎస్టీలకు కేటాయించవలసిన నిధులకు మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉందని, 2021 మరియు 2022 సంవత్సరానికి కేటాయించిన బడ్జెట్లో మొత్తంలో ఎక్కువగా సంక్షేమాన్ని ఖర్చు జరగటం లేదు దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కమిటీ ఉమ్మడి గుంటూరు జిల్లా యందు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటవుతుందని,ఈ సమావేశం ఏర్పడక ముందు జిల్లాలోని వివిధ శాఖల యందు జిల్లా అధికారులకు సంప్రదించి ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్లో ఎంతవరకు ఉపయోగించినారు ఇంకా ఎంత ఉపయోగించవలసిన పరిస్థితి ఉంది జిల్లా ఉన్నత అధికారుల నుండి సమాచారం స్వీకరించి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వివిధ దళిత గిరిజన ప్రజాసంఘ నాయకులు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ మేధావులు వివిధ రంగాల పరిశోధకులు కలిసి బడ్జెట్‌వాచ్ పై ఒక నివేదికను ప్రభుత్వానికి అందిస్తుంది ఏ ప్రభుత్వంలోనైనా దళిత గిరిజనులకు కేటాయించిన బడ్జెట్లో ఉప ప్రణాళిక ద్వారా గాని దళిత గిరిజనులకు మాత్రమే ఉపయోగించాలి కానీ అలా జరగట లేదు ఈ విషయంలో దళిత గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వివిధ రంగాల శాఖలతో సమన్వయం చేసి దళిత గిరిజనులు కేటాయించిన బడ్జెట్లో న్యాయబద్ధంగా వారి సంక్షేమానికి మాత్రమే ఉపయోగించాలి అట్లా చేయనటువంటి శాఖలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని తెలియజేశారు. భూపతి సునీల్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రభుత్వాలు బడ్జెట్లో కేటాయిస్తున్నాయి కానీ ఉపయోగించే పద్ధతిలో పారదర్శకత లేదు పరివేక్షణ కమిటీ లేదు అందువలన ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు ప్రక్కదారి మల్లెచడం సకాల సమయంలో సంక్షేమానికి వాడకపోవటం వల్ల దళిత గిరిజనులు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు గూడవల్లి గంగాధర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించినటువంటి బడ్జెట్లో ఎస్సీ ఎస్టీలకు నిత్య అవసరాలకు విద్యా వైద్యం గృహ నిర్మాణం ఆహార భద్రత అంశములపై ఎక్కువగా శ్రద్ధ చూపించాలి నేటికీ ఇంకా నివాస స్థలము లేక గృహాలు లేక ఇంకా వెనుకబడిన తనం కనిపిస్తూనే ఉంది ప్రస్తుతం ఇంకా అన్యాయం జరుగుతా ఉంటే దళిత గిరిజనులు ఉద్యమాల వైపు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ప్రభుత్వ అధికారులు కల్పిస్తున్న పరిస్థితి అవుతుంది. జిల్లా కన్వీనర్ మండల చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# లోప భూయిష్టంగా ఆర్.బి.కె వ్యవస్థ

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ

**గోకవరం, డిసెంబర్ 2 (యదార్థవాది) :** గోకవరంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వద్ద గోకవరం మండల రైతుల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, మండల రైతులతో కలిసి శుక్రవారం ర్యాలీగా స్థానిక ఎమ్మార్వో ను కలిసి రైతుల ఇబ్బందులను ఎమ్మార్వోకి వివరించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల అనేక మంది రైతులు ఆర్.బి.కే వలన పడుతున్నటువంటి ఇబ్బందులను నెహ్రూ సమక్షంలో ఎమ్మార్వో కి వివరించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, ఆర్.బి.కె వ్యవస్థ అంతా లోప భూయిష్టగా ఉందని, రైతుల వద్ద ఒకటి చెబితే మిల్లర్ల దగ్గరికి వెళ్ళేటప్పటికి మరోలా పరిస్థితి మారిపోతుందని దీనివలన రైతులు నానా ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రైతు దగ్గరకు వెళ్ళి ధాన్యం కొంటున్నామని గొప్పగా చెప్పి కేవలం ప్రకటనకై పరిమితం చేస్తుంది తప్ప చర్యలు మాత్రం శూన్యమని నెహ్రూ తెలిపారు. హమాలీలు, వాహన సదుపాయాన్ని ప్రభుత్వం విస్మరించి ఆ భారాన్ని రైతులపై మోపుతుందని తెలిపారు. దళారులను ప్రభుత్వ పెంచి పోషించడం కొరకై తేమశాతం నిర్ధారించే యంత్రాలను అడ్డుపెట్టుకొని ఆర్.బి.కె వద్ద ఒకలాగా మిల్లర్లు దగ్గర ఒకలాగా తేమశాతం చూపించి రైతులను గందరగోళానికి గురయ్యేటట్టు ఈ ప్రభుత్వం చేస్తుంది అని నెహ్రూ ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతుకు 1530 రూపాయలు మద్దతు ధర కల్పిస్తున్నామని గొప్పలకే తప్ప తేమశాతం వ్యత్యాసం, హమాలీల కొరత, ట్రాన్స్పోర్ట్ భారం రైతుపై మోపడం వలన భారీగా రైతు నష్టపోతున్నాడని నెహ్రూ తెలిపారు. రైతు ఎన్నోవ్యయప్రయాసల, చెమటోర్చి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలంటే



మరల ఎదురు పెట్టుబడి 20 వేల రూపాయలు పెడితేనే గాని మిల్లర్ల వద్దకు ధాన్యం చేరే పరిస్థితి లేదని, పండించిన ధాన్యాన్ని పంట కళ్ళం వద్దే ప్రభుత్వం కొనుకోలు చేసి 21 రోజుల లోపు రైతులకు డబ్బులు అందే విధంగా చెయ్యాలని ప్రభుత్వాన్ని జ్యోతుల నెహ్రూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంగరాతి. రాము, రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అడపా.భరత్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఉంగరాల రాము, మండల రైతు అధ్యక్షుడు చింతల రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ గునిపే.భరత్, టౌన్ కన్వీనర్ పోసిన ప్రసాద్,బత్తుల సత్తిబాబు, పురంశెట్టి.శివాజీ, నున్నం.రాంబాబు,నాగం.వెంకటపతి, మండిగ.గంగాధర్ బాదం. ప్రకాష్, రాయవరపు. అప్పారావు, వానపల్లి. బాపిరాజు,అంబటి. నాగేశ్వరరావు, కోరిపల్లి అప్పలరాజు, గునుపెల్లి. పైడియ్య, శాంతబోయిన. రామకృష్ణ, అమర దొర, సుంకర చిన్న, గండిపూడి. శ్రీధర్ కొత్తుల వీరబాబు, పెద్దబ్బులు, రాజా,సంగుల పాండు, ఎలుగుబంటి చంటిబాబు, బాసర సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ ఎత్తివేయాలని ఉద్యమం..!

### జాతీయ చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు ఆందోళన



**కరీంనగర్ద, డిసెంబర్ 2 (యదార్థవాది)** ఉప ఎన్నికల్లో పద్మశాలి నేత కార్మికుల ఓట్లు రాబట్టుకోవడానికి పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వచ్చి జీఎస్టీ ఎత్తివేయాలని డిమాండ్‌ను ఇప్పుడు గాలికి వదిలేశారు అని జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ప్రశ్నించారు సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా చేనేత కార్మికులకు పని కల్పించకుండా కేవలం మాయ మాటలు చెప్పి చేనేత పరిశ్రమను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికార పార్టీ లో ఉన్న పద్మశాలి నాయకులు చేనేత విధానం మీద మాట్లాడక పోయేసరికి పాలకులకు చులకన అయ్యామని ఎదురించి మాట్లాడితే చేనేతకు ఈ స్థితి వచ్చేది కాదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు రాష్ట్రంలో ప్రతి జిల్లా కేంద్రంలో టేస్కో షోరూంలు ఏర్పాటు చేసి ప్రముఖ పట్టణాలలో చేనేత ప్రదర్శనలు అమ్మకాలు ఏర్పాటు చేసినట్లయితే చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు చేతి నిండా పని దొరుకుతుందని ఆ దిశగా ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. అధికారికంగా పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటు చేసి పూర్వ వైభవం సాధించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇత్యాది విషయాలను త్వరలోనే రాష్ట్ర కమిటీ పక్షాన అధికారులకు చేనేత శాఖ మంత్రిని కలసి వినతి పత్రాలు అందజేస్తామని ఆయన వెల్లడించారు.

## ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయాలి

### పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్



**పెద్ద శంకరంపేట, డిసెంబర్ 2(యదార్థవాది) :** ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను పదవినుండి సస్పెండ్ చేయాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్‌ను భూ కబ్జాల పేరుతో ఆరోపణలు సృష్టించి సస్పెండ్ చేసి పదవి నుండి తప్పించారన్నారు. కానీ ఎమ్మెల్సీ కవిత అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డదారిలో కోట్లాది రూపాయల కుంభకోణం చేస్తే.. దాదాపు గత రెండు నెలలుగా ఆరోపణలు వస్తున్నప్పటికీ ఎలాంటి చర్య చేపట్టడం లేదని .. ఇప్పటికైనా ఎమ్మెల్సీ పదవి నుండి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయంలో అవినీతికి పాల్పడితే తన కుటుంబ సభ్యులైన జైలుకు పంపిస్తా అని పేర్కొన్నారని, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కవిత విషయంలో ఎందుకు అమలు చేయడం లేదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించాలన్నారు.. వెంటనే ఎమ్మెల్సీ కవితను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పేర్కొన్నారు..

## భరోసా కేంద్రాన్ని సందర్శించిన అధికారులు



**సిద్దిపేట, డిసెంబర్ 2 (యదార్థవాది) :** రాష్ట్ర భరోసా సెంటర్ టెక్నికల్ డైరెక్టర్ మమతా రఘువీర్ హైదరాబాద్ ఉమెన్స్ సేఫ్టీవింగ్ అడిషనల్ ఎస్పీ అశోక్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి ఫణిందర్, కలసి సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న భరోసా సెంటర్‌ను సందర్శించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో విశాలంగా భరోసా సెంటర్ ను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. సిద్దిపేట భరోసా సెంటర్ ను సందర్శించి భరోసా సెంటర్‌లో ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు కేసులలో భరోసా సెంటర్ ద్వారా చేసిన సహాయ సహకారాలు ఇన్వెస్టిగేషన్ చేసిన కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భరోసా సెంటర్‌లో ఉన్న రికార్డ్స్‌ను పరిశీలించారు భరోసా సెంటర్ మెయింటెనెన్స్, రికార్డ్స్ అందిస్తున్న సేవలు సంతృప్తిగా ఉన్నాయని సిబ్బందిని అభినందించారు. లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పిండంతో పాటు భరోసా కేంద్రం పూర్తి సహయ సహకారాలను అందిస్తుందని భరోసా సెంటర్ ద్వారా సత్వర సేవలు అందించడం జరుగుతుందన్నారు. భరోసా కేంద్రంలో ఈరోజు వరకు 59 ఫోక్సో కేసులు, 19 రేప్ కేసులు, మొత్తం 78 మంది బాధితులకు భరోసా కల్పించడం జరిగిందని ప్రాసిక్యూషన్ సమయంలో బాధితులకు న్యాయపరమైన సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ.బి. దుర్గ, భరోసా సెంటర్ సిబ్బంది సౌమ్య, సోని, హరిత, భవాని, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇండ్లను పరిశీలించిన జే సి



**రామడుగు, డిసెంబర్ 02 (యదార్థవాది) :** రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కరీంనగర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరగా అందజేయాలని, గ్రామంలోని బలహీనవర్గ గృహ సముదాయానికి సంబంధించిన భూమి ఆక్రమణకు గురవుతున్నందున కాపాడాలని గ్రామ సర్పంచ్ కర్ర సత్యప్రసన్నరెడ్డి జే.సి.ని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజకుమార్, వార్డు మెంబర్ నేరెళ్ల కవిత రాజు, ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పార్లమెంటు అవగాహన సదస్సు



**అడ్డగూడూరు, డిసెంబర్ 2 (యదార్థవాది) :** అడ్డగూడూరు మండలంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం మోడల్ పార్లమెంట్ ప్రోగ్రాం ప్రిన్సిపల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈప్రోగ్రాంలో 8వ, 9వ,తరగతి విద్యార్థులు పాల్గొన్నారన్నారు. మోడల్ పార్లమెంట్ ప్రోగ్రామ్ వల్ల విద్యార్థులలో పార్లమెంట్లో జరిగే విధివిధానాలను, సమస్యలు ఎలా పరిష్కరించబడతాయి, బిల్లుకు ఎలా ఆమోదం జరుగుతుంది, శాసనాలు ఎలా రూపొందిస్తారు వాటిని ఎలా అమలు చేస్తారు,అనే విషయాలపై అవగాహన ఏర్పడు తుందన్నారు. దేశ రాజకీయాలలో ఏ చట్టం తేవాలన్నా పార్లమెంటు పాత్ర ఘననీయమైనదని పేర్కొన్నారు. పార్లమెంటు అనగా ఎగువ సభలు,దిగువసభలు ఉంటాయని రాష్ట్రపతి కూడా అందులో భాగమనిఉపరాష్ట్రపతి సైతం ఇందులో భాగస్వామ్యం ఉంటుందని,విద్యార్థులకు తెలియ జేశారు. దేశ అత్యున్నత మైనటువంటి చట్టాలు రూపకల్పన చేస్తున్న సభనే ఈ పార్లమెంటరీ వ్యవస్థ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో స్పెషల్ క్యాంపులు



**చిలకలూరిపేట, డిసెంబర్ 2 (యదార్థవాది)** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చిలకలూరిపేట నియోజకవర్గంలోని నాదెండ్ల, ఎడ్లపాడు, చిలకలూరిపేట మున్సిపాలిటీ చిలకలూరిపేట రూరల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు నమోదు చేర్పులు, మార్పులు తొలగింపుల కొరకు స్పెషల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు చిలకలూరిపేట డిప్యూటీ కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ మూడో తేదీ నుండి నాలుగో తేదీ వరకు 239 పోలింగ్ స్టేషనుల నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బూతు లెవెల్ ఆఫీసర్స్ ఉంటారని ఓటర్ల నమోదు అధికారి వెల్లడించారు.

## డా.గులామ్ ను పరామర్శించిన మంత్రి



**వనపర్తి, డిసెంబర్ 2 (యదార్థవాది)** అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వనపర్తి పట్టణానికి చెందిన డాక్టర్ ఎండీ. గులామ్ హుస్సేన్ ను, గోపాల్ పేట మండల పరిధిలోని ఏదుట్ల గ్రామానికి చెందిన శివపార్వతిని శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

## తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి నియామకం




**ములుగు, డిసెంబర్ 2 (యదార్థవాది)** తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము ప్రేమ్‌సాగర్ యాదవ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా అధ్యక్షులుగా దేవులపల్లి సతీష్‌ని నియమించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యతను ములుగు జిల్లా రైతు సంఘం బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ కి ధన్యవాదాలు తెలిపారు. ములుగు జిల్లాలో రైతుల కోసం నా వంతు కృషి చేస్తాను అని ఈ సందర్భంగా ములుగు జిల్లా ప్రజలకు తెలియజేశారు.

## అనాథపట్ల దాతృత్వం చాటుకున్న ఎర్రం



బాలాపూర్, డిసెంబర్2 (యదార్థవాది) ఇటీవల ప్రమాదానికి గురై గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహారాష్ట్రకు చెందిన అనాథ చంద్రమౌళిని శ్రీ సాయి శాంతి సహాయ సేవా సమితి అధ్యక్షురాలు డా ఎర్రం పూర్ణశాంతి గుప్తా చేరదీసి, చికిత్సకు కొరకు కావలసిన మందులు ఇప్పించి కొద్ది ధనసహాయం చేశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి అతను కోలుకున్న తర్వాత సాయి యాదాద్రి ఆశ్రమానికి తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి యాదాద్రి సేవా సంస్థ అశోక్ పాల్గొన్నారు.

# కమ్యూనిటి హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**అల్వాల్, డిసెంబర్ 2 (యదార్థవాది) :** ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటి హాల్ నిర్మించి వారికి అందుబాటులోకి తెచ్చినట్లు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తెలిపారు. వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్‌తో కలిసి డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్‌లో 10 లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటి హాల్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పనకు ప్రాధాన్యత నిస్తూ , ధీర్ఘకాలిక సదుపాయాలు కల్పనపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. అన్ని డివిజన్ లలో ప్రజల అవసరాలను తెలుసుకొని అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులలో ప్రజల భాగస్వామ్యం అవశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజు, డీఈఈ కార్తీక్, ఏఈ అరుణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రావు, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అనిల్ కిశోర్ గౌడ్, నాయకులు భాస్కర్, బిఎన్ రమేష్, ఈశ్వర్ గౌడ్, వంశీ గౌడ్, నరేష్, సత్తన్న, ఓం ప్రకాష్, సంజీవరావు, శ్రీనివాస్, శామ్యూల్, సత్యనారాయణ, శివ, సుధేష్, మురళి, పెంటన్న, జాంధర్, రాజు, బాలనర్సింహ, మల్లేష్ గౌడ్, మల్లేష్, శంకర్, మోసిన్, జామ, లక్ష్మి, ఉదయ, స్వప్న, కల్పన, రమ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీది అసమర్థత పాలన

**రమేష్ బాబు**




**ఎటపాక, డిసెంబర్ 2 (యదార్థవాది) :** వైసీపీ ప్రభుత్వానిది అసమర్థ పరిపాలన అని ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పిలుపు మేరకు, రంపచోడవరం ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో నెల్లిపాక గ్రామ కమిటీ అధ్యక్షులు ఏలూరి వెంకన్న ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడి పోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గాడిన పెట్టి సుపరి పాలన అందించడం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని అన్నారు. వైసీపీ అసమర్థ పరిపాలనతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సర్వనాశనం అయిపోతున్నారని,రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని ఆయన అన్నారు. వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని,అదే విధంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని,పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇలా వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పల స్వామి(శ్రీను),నాలుగు మండలల క్లస్టర్ ఇంచార్జి మాచినేని రాజేష్,నెల్లిపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్స భద్రమ్మ,తెలుగు యువత మండల అధ్యక్షులు నలజాల మధు,గొమ్ము కొత్తగూడెం యంపీటిసి పాయం దేవి,బీ సి సెల్ మండల అధ్యక్షులు సురేష్ గౌడ్,టీడీపీ సీనియర్ నాయకుడు చేకూరి సత్యన్నారాయణ, పురుషోత్తపట్నం గ్రామకమిటీ అధ్యక్షులు చేకూరి వెంకట రమేష్, టీడీపీ నాయకులు విజ్జగిరి రవితేజ, పాండా రమాదేవి, రూపలక్ష్మీ,ధర్మ నాయక్,గర్లపాటి శ్రీనివాస్,బోయిన స్వప్న,కుర్సా లక్ష్మీ,తంగాల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

**టి. యస్. యు.టి.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి మల్లా రెడ్డి**



**డోర్నకల్, డిసెంబర్ 02 (యదార్థవాది) :** నూతన పెన్షన్ విదానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టి. యస్. యు.టి. ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి సామ మల్లా రెడ్డి అన్నారు. గురువారం యస్. టి. ఎఫ్. ఐ. ఆధ్వర్యం లో దేశవ్యాప్తంగా జరుగుతున్న జీపు జాత లో భాగంగా టి. యస్. యు. టి. ఎఫ్. డోర్నకల్ మండల శాఖ ఆధ్వర్యంలో జీపు జాతాకు మండలం లోని ములకలపల్లి ఉన్నత పాఠశాల ఇతర పాఠ శాలలు సందర్శించారు. అనంతరం కన్నెగుండ్ల, మున్సిపల్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, నూతన విద్యా విధానం 2020 లోని లోపాలను సవరించాలని కోరుతూ దేశ వ్యాప్తంగా జీపు జాతాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నాం అన్నారు. దేశ వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేస్తున్నామని అన్నారు. యస్.టి.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా పోరాటాలకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి నామ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు వివేక్, మండల కార్యదర్శిలు అబ్దుల్ అజీజ్, శివ ప్రసాద్ లు, సీనియర్ జిల్లా, మండల నాయకులు కాసు మర్రెడ్డి, సోమనబోయిన శ్రీను, సంగయ్య, దేవేందర్, అమీన్ రాములు, అమీనా, రామకృష్ణ, మధు, కృష్ణమాచారి, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతిఒక్కరూ..

# ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలి

- విద్యాసంస్థల్లో 18 సం.లు నిండిన విద్యార్థులు తమ పేరును నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి
- డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ కుమార్



**వనపర్తి, డిసెంబర్ 2 (యదార్థవాది) :** ప్రత్యేక ఓటర్ సవరణ జాబితా - 2023 రూపకల్పనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ కుమార్ వ్యాస్ సూచించారు. శుక్రవారం ఢిల్లీ నుండి డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్, రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి,రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ సవరణ జాబితా - 2023 రూపకల్పనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకునేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారికి ఓటుహక్కు కల్పించాలని ఆయన తెలిపారు. విద్యాసంస్థల్లో 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు తమ పేరును నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో ఏవైనా మార్పులు, సవరణలు ఉన్నట్లైతే వాటిని సవరణ చేసి తుది ఓటర్ జాబితా పకడ్బందీగా తయారు చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ 2022, నవంబర్ 9వ. తేది నుండి నవంబర్ 30వ. తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఫామ్ -6 ద్వారా 1,49,975 దరఖాస్తులు రాగా, 19,298 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఫామ్ -7 ద్వారా 43, 839 దరఖాస్తులు స్వీకరించగా, ఇందులో 9,605 పరిష్కరించటం జరిగిందని ఆయన అన్నారు. ఫామ్ -8 ద్వారా 38,762 దరఖాస్తులు స్వీకరించగా 7,782 దరఖాస్తులు పరిష్కరించినట్లు ఆయన వెల్లడించారు. ఇంకా పరిష్కారం కాని పెండింగ్ దరఖాస్తులు వివిధ దశలలో ఉన్నాయని ఆయన అన్నారు. 2,95,85,004 ఓటర్లకు గాను 1,67,91,349 మంది ఫామ్ - 6(బి) ద్వారా ఆధార్ లింక్ చేసుకోవడం జరిగిందని, 56.76 శాతం ఆధార్ లింక్ దరఖాస్తులలో 42.69 శాతం ఆన్లైన్ ద్వారా, 14.07 ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఫారం - 8 ద్వారా ఓటర్ కార్డ్ లో మార్పులు, సవరణలు చేసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ఓటరు నమోదు గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రత్యేక ఓటర్ నమోదు అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. www.nvsp.in, ceo.telangana.nic.in వెబ్ సైట్ ద్వారా, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా ఆన్ లైన్ లో ఓటరు నమోదుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, ఎలక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగల అరెస్ట్



**కోరుట్ల, డిసెంబర్ 2 (యదార్థవాది) :** సంవత్సరం కాలం నుంచి కోరుట్ల మెట్పల్లి పట్టణాలతో పాటు ఇబ్రహీంపట్నం,మల్లాపూర్,మేడిపల్లి,మరియు రాయికల్ మండలాలలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఒకే రోజు 5,6 ఇళ్లలో సైతం దొంగతనానికి పాల్పడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, గత పది రోజుల కిందట కోరుట్ల,చిన్న మెట్పల్లి ఇబ్రహీంపట్నంలోని గోదురు గ్రామంలో దొంగతనాలు చేయడంతో మెట్పల్లి డి.ఎస్.పి రవీంద్ర రెడ్డి, కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో జగిత్యాల సిసిఎస్ సీఐ నాగేశ్వరరావు మరియు మెట్టుపల్లి సీఐ శ్రీను సహకారంతో స్పెషల్ టీం కోరుట్ల ఎస్సైలు సతీష్ ,శ్యామరాజు మేడిపల్లి ఎస్సై సుధీర్రావు,కథలాపూర్ ఎస్ఐ రామచంద్రు, మల్లాపూర్ ఎస్ఐ నవీన్ కుమార్ మరియు సిసిఎస్ సిబ్బందితో స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి పై దొంగతనాలకు పాల్పడినటువంటి వారిని పట్టుకున్నారు. జాదవ్ జయరాం (సంగారెడ్డి),జాదవ్ పుండలిక్ (సంగారెడ్డి) ఇద్దరు దొంగలతో పాటు దొంగలించిన సొమ్మును కొన్న మరొక వ్యక్తి ఆవుసుల వర్ధన్ ముగ్గురు నేరస్తులను పట్టుకొని కోర్టు ముందు హాజరు పరిచామని పోలీసులు పేర్కొన్నారు. పై నేరస్తులు జగిత్యాల జిల్లాలో మొత్తం 15 దొంగతనాలకు పాల్పడి 845 గ్రాముల బంగారం,1580 గ్రాముల వెండి,2,69,700 నగదు దొంగలించిన సొమ్ముని దొంగలు అమ్మిన వ్యక్తుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్నమన్నారు.

## ప్రజల నమ్మకాన్ని సంపాదించాలి

**బంగారు ఆభరణాల దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**



**తాండూరు, డిసెంబర్ 2 (యదార్థవాది) :** తాండూరు పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ లో ప్రముఖ వ్యాపారవేత్త నరేష్ బ్రహ్మచారి అపూర్వ ఫ్యాషన్ రెడీమేడ్ బట్టల దుకాణం, బంగారు ఆభరణాల దుకాణాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, జబర్దస్త్ యాంకర్ సౌమ్య రావ్ హాజరై నూతన దుకాణాన్ని ప్రారంభించారు. నూతన దుకాణంలో లక్ష్మీదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో ఉండే విధంగా దుకాణాన్ని ఏర్పాటు చేశారని ఇది సంతోషకరమైన విషయమని, ప్రజలకు అందుబాటులో ఇంత పెద్ద దుకాణాన్ని ఏర్పాటు చేయడంతో, ప్రజలకు నగరాలకు వెళ్లే ఇబ్బందులు తప్పాయని పేర్కొన్నారు. దుకాణం అంతా సందడి వాతావరణం నెలకొంది. నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అవసరమైన నూతన బట్టలు, బంగారు ఆభరణాలు కొనుగోలు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా నర్సింలు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

## రూ.4.50 కోట్లతో వెజ్-నాన్ వెజ్ మార్కెట్

**చైర్మన్ చంద్రా రెడ్డి**



**కీసర, డిసెంబరు 2 (యదార్థవాది)** నాగారం పురపాలక సంఘం పరిధిలోని శిల్పా నగర్‌లో రూ.4.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్-నాన్ వెజ్ మార్కెట్ పనులను శుక్రవారం నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ వెజ్-నాన్ వెజ్ మార్కెట్ పనులలో నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఇ.ఇ.సుధర్శనం, రఘు, క్వాలిటి కంట్రోల్ ఏ ఇ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి ఊరేగింపు



**అల్వాల్, డిసెంబర్ 2 (యదార్థవాది)** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. స్వామి వారి పల్లకి సేవ ఊరేగింపు పురవీధులలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో నరేందర్ మాట్లాడుతూ శనివారం 10 గంటల 30 నిమిషాలకు స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. బీట్కూరు సంపత్ ఆచార్యులు క్రతువును నిర్వహించగా, ఆస్థాన అర్చకులు రఘు పంతులు, శ్రీనివాస పంతులు, వంశీ పంతులు, నరసయ్య, నరేష్, జేఏసీ నాయకులు సురేందర్ రెడ్డి, రాము, సామాజిక కార్యకర్త శివరామకృష్ణ తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

## లయన్ జానకిరామ్.. కోలుకోవాలని ప్రార్థనలు



**తూప్రాన్, డిసెంబర్ 2 (యదార్థవాది) :** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని లయన్ జానకిరామ్ నిస్వార్థ సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. ఇటీవల అస్వస్థతకు గురైన ఆయనను లయన్ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో లయన్స్ సేవలో జానకిరామ్ ప్రత్యేక పాత్ర పోషించాడని నారాయణ గుప్త పేర్కొన్నారు. డాక్టర్ ప్రదీప్ సింహా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తను చేసిన సేవ ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టాయని తను లయన్స్ సేవలో అహర్నిశలు పాటు పడ్డాడని జానకిరాం గౌడ్ త్వరగా కొలుకోవాలని దేవుని ప్రార్తిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్తా, నీల ప్రవీణ్ గుప్తా, పల్లెర్ల రవీందర్ గుప్తా, మోజెస్, డాక్టర్ ప్రదీప్ సింహ, ఎండి. హైమద్, ఉప్పల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దాసాంజనేయ స్వామి వార్షి కోత్సవం



**కీసర, డిసెంబరు 2 (యదార్థవాది) :** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు బండ్లగూడలో గురువారం శ్రీ దాసాంజ నేయ స్వామి వారి 18వ వార్షి కోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్,కౌన్సిలర్ నాను నాయక్, మున్సిపల్ పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, మాజీ ఎంపిటిసి నర్సింహ గౌడ్, మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్,రాజు ముదిరాజ్, బాల్ రెడ్డి, గోవింద్ సింగ్, బావని సింగ్, శ్రీనివాస్ సింగ్, అంజయ్య గౌడ్, మరియు

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.